తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ శనివారం 13-04-2024 పేజీల్-12

ఇప్పటి వరకు రూ.13,33,19,960

# నగదు సీజ్

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్‌రోస్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్12: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలో భాగంగా గత నెల 16 నుంచి జిల్లాలో ఇప్పటి వరకు రూ.13,33,19,960 నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్ రోస్ తెలిపారు. వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల తనిఖీల్లో నగదుతో పాటు రూ.1,87,98,039ల విలువగల ఇతర వస్తువులు,19,902.7 లీటర్ల అక్రమ మద్యాన్ని సైతం పట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా

మిగతా 2లో..

# రాముడు అందరివాడు.. బీజేపీ వ్యక్తి కాదు

రాముడికి బరాబర్ మొక్కుదాం..

తెలంగాణ సీఎం మైక్ వీరుడు.. ఏది పడితే అది మాట్లాడుతాడు

ఫూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నది కేసీఆర్

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్12: శ్రీరాముడితో మనకు పంచాయితీ లేదు.. ఎందుకంటే రాముడు అందరివాడు.. బీజేపీ వ్యక్తి కాదు. రాముడికి బరాబర్ మొక్కుదాం.. కానీ బీజేపీని మాత్రం పండబెట్టి తొక్కుదాం.. ఓడిద్దాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని

మిగతా 2లో..

# పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏవీ?

సిఎం ఆదేశించినా కేవలం 30 రూపాయల పెంపు

జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



హైదరాబాద్. ఏప్రిల్12: పండించిన పంటకు గిట్టుబాట ధర రాకపోవడంతో దురదృష్టకరమని జనగామ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సీఎం ఆదేశించినా క్వింటాల్‌కు రూ.30 మాత్రమే పెంచారని విమర్శించారు. ఒకటింటికి ప్రకటించాల్సిన ధరను ఐదింటికి ప్రకటించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు

మిగతా 2లో..

# మైలర్‌దేవ్‌పల్లిలో భారీగా నకిలీ కరెన్సీ పట్టివేత

7లక్షల విలువచేసే 500 రూపాయల ఫేక్ కరెన్సీ సీజ్

రంగారెడ్డి,ఏప్రిల్12: రంగారెడ్డి జిల్లా మైలర్‌దేవ్ పల్లిలో భారీగా నకిలీ కరెన్సీని పట్టుకున్నారు పోలీసులు. 7 లక్షల విలువ చేసే 500 రూపాయల ఫేక్ కరెన్సీని సీజ్ చేశారు శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు. ఏపీలోని చిత్తూరు జిల్లాకు చెందిన గంగరాజు, అభినందన్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి నుంచి 10 కట్టల ఫేక్ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలో ఫేక్ కరెన్సీ ప్రింటింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. పక్కా సమాచారంతో మైలార్ దేవ్ పల్లిలోని మెహిఫిల్ రెస్టారెంట్ దగ్గర నకిలీ నోట్లను అమ్ముతున్న నిందితులిద్దరిని పోలీసులు పట్టుకున్నారు. 500 రూపాయల నోట్ల కట్టలలో కింద మీదా అసలు నోట్లు పెట్టి మధ్యలో నకిలీ నోట్లు పెట్టారు. నకిలీ 500 రూపాయల నోటు పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ఉండవలసిన చోట చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించారు. వారి నుంచి 6.62 లక్షల విలువ చేసే 500 రూపాయల 10 కట్టలను స్వాధీనం

మిగతా 2లో..



# అభద్రతా భావంలో అధికార కాంగ్రెస్

ఇచ్చిన హామీలపై ప్రజల్లో వ్యతిరేకత

బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్12: అధికార కాంగ్రెస్ పార్టీ అభద్రతా భావంలో ఉందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతోందన్నారు. కరువు, నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సానుభూతి కోసం తనపై కుట్రలు జరుగురున్నాయని.. రేవంత్ రెడ్డి కొత్త నినాదం ఎత్తుకున్నారని మండిపడ్డారు. మజ్లిస్‌ను గెలిపించమని రేవంత్ రెడ్డి చెప్పారని కాంగ్రెస్ నాయకులే బాహాటంగా చెబుతున్నారన్నారు. మజ్లీస్‌కు సపోర్ట్ చెయ్యడం హనుమంతరావు లాంటి వ్యక్తులకు ఇష్టం లేదన్నారు. సొంత నేతల వలనే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందంటూ



మిగతా 2లో..

# రాముడు అందరివాడు..
# బీజేపీ వ్యక్తి కాదు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రసంగించారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపోళ్లకు ఎందుకు ఓటేయాల్నో నాకు తెల్వదు. 10 ఏండ్లలో అన్ని పిరం చేశారు మోదీ. ఇవాళ దేశంలో మోదీని ప్రియమైన ప్రధాన మంత్రి అంటలేరు.. పిరమైన ప్రధాని అంటున్నారు. మోదీకి ఎందుకు ఓటేయాలి..? మన ఐదు మండలాలను గుంజుకున్నందుకా..? భద్రాద్రి రామున్ని పట్టించకోనందుకా..? కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వనందుకా..? పాలమూరు %--% రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయో హెూదా ఇవ్వనందుకా..? పడితే అది మాట్లాడుతాడు. ఇప్పుడిప్పుడే ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠం చూపెట్టారు కాంగ్రెసోళ్లు. రియల్ ఎస్టేట్ అంటే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటే రియల్ ఎస్టేట్ అన్నాడు. ఇవాళ రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ పరిస్థితి ఏమైంది..? రియల్ ఎస్టేట్ పడిపోవడానికి కారణం ప్రభుత్వానికి తెలివి అవగాహన లేకపోవడమే. ఇక్కడ ఫార్మా సిటీ పెట్టాలని రైతులకు మంచి పరిహారం ఇచ్చి భూసేకరణ చేశాం. చెప్పారు. ఆ విధంగా అంబేద్కర్, ఫూలే మాటలను ఆచరణలో అమలు చేసింది కేసీఆర్ అని ఘంటా పథంగా చెప్పొచ్చు. 1008 గురుకుల పాఠశాలలను కేసీఆర్ స్థాపించారు. గురుకులాల్లో ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు లక్షా 20 వేల చొప్పున ఖర్చు పెట్టి చదివించారు. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దారు. విద్య మాత్రమే కాదు.. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారు. రూ. 11 వేల కోట్లతో గొర్రెల



ఐటీఐఆర్ రద్దు చేసినందుకా..? నవోదయ పాఠశాలలు, మెడికల్ కాలేజీలు ఇవ్వనందుకా..? ఎందుకు ఓటు వేయాలి. ఈ పదేండ్లలో తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పి ఓటు అడగాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.రాముడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తామంటే వారి నిజస్వరూపం బయటపెట్టాలి. మనం యాదాద్రిని ఎంతో అద్భుతంగా నిర్మించాం. కానీ యాదాద్రిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీకి కర్రుకాల్చి వాత పెట్టాలి. మోదీ దేవుడని బండి సంజయ్ అంటడు. పెట్రోల్, డిజీల్ ధరలు పెంచినందుకు మోదీ దేవుడా..? మోదీ వల్లే దేశానికి భద్రత అంటడు బండి సంజయ్. ఎవరున్న ఈ దేశానికి ఇబ్బంది లేదు. కేంద్రంలో మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు. మీ ఆశీర్వాదంతో 12 సీట్లు ఇస్తే మనమే చక్కం తిప్పే పరిస్థితి రావొచ్చు. మన గొంతు వినబడాలంటే పార్లమెంట్‌లో మనోడు ఉండాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మైక్ వీరుడంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మైక్ పట్టుకుంటే ఆయనకు పూనకం వచ్చి.. ఏది పడితే అది మాట్లాడుతాడు అని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపోళ్లకు భయపడే పరిస్థితి లేదు. రేవంత్ రెడ్డి మైక్ వీరుడు. మైకు పట్టుకుంటే ఆయనకు పూనకం వస్తుంది. ఏది అనుమతులు కూడా తెచ్చాం. ఆ కంపెనీలకు జాగ ఇచ్చి లక్షల మందికి కొలువులు తెచ్చే ఫార్మా సిటీని నడుపుకునే తెలివి లేని సన్నాసులు కాంగ్రెస్ నాయకులు. కంపెనీలు, ఫ్యాక్టరీలు, యూనివర్సిటీలు, కాలేజీలు వస్తే రియల్ ఎస్టేట్ ఊపందుకుంటుంది. ఫాక్స్‌కాన్ తెప్పించాం.. మే నెలలో ప్రారంభం కావాల్సిన ప్రాజెక్టు. కానీ ఇప్పటికీ ప్రారంభం కాలేదు అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని పథకాలకు రేవంత్ రెడ్డి మంగళం పాడుతారని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ వంద రోజుల్లో ఫ్రీ బస్సు ఒక్కటే స్టార్ట్ చేసిండు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఫ్రీ బస్సుకు మంగళం పాడుతాడు. ఈ పథకం వల్ల ఆర్టీసీకి రూ. 1400 కోట్ల నష్టం వచ్చింది. తులం బంగారం అనగానే మహిళలు సెంటిమెంట్‌కు పడిపోయి ఓట్లు వేశారు. కానీ తులం బంగారం ఇవ్వడం లేదు. ఈ విషయాలను వివరంగా చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. దళిత, బహుజనల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమే అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. విద్యతోనే వికాసం వస్తుంది. వికాసం నుంచి ప్రగతి వస్తుంది. ప్రగతి నుంచి సమాజంలో సమానత్వం వస్తుందని ఫూలే పెంపకం అమలు చేశారు. మత్స్యకారులకు రూ. 30 వేల కోట్లతో మత్స్య సంపద సృష్టించారు. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర లాంటి మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు. చేతి వృత్తులకు, కులవృత్తులకు కేసీఆర్ అండగా నిలబడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే ఎక్కువ బీసీలకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చింది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో ఐదు సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా, మిగతా 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించారు. ఇలా 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించడం కేసీఆర్ వల్లే సాధ్యమైంది. ఫూలే జయంతి రాగానే దండేసి దండం పెట్టుడు వేరు. కానీ ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చేతల్లో చేసి చూపించిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ ఆచరణలో పెట్టారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు, దళిత బంధు అమలు చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట ఒక్కొక్క దళిత విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదువుకునేందుకు అండగా నిలబడ్డారు. ఈ దేశంలో దళితులకు ఇలా ఇంత వరకు ఎవరూ చేయలేదు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నారు కేసీఆర్. మనందరం కలిసికట్టుగా క్యామ ల్లేష్‌ను గెలిపిద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఏవీ?

**మొదటిపేజీ తరువాయి..**

అన్యాయం జరిగిందని అధికారులు ఒప్పుకున్నారని చెప్పారు. వడ్లలో తేమ శాతంతో సంబంధం లేకుండా తక్కవ ధర ఇచ్చారని తెలిపారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలు గండ్ర వెంకట రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. జనగామలో 193 కొనుగోలు కేంద్రాలు పెట్టారని, అందులో ఒక్కటి కూడా సరిగా పనిచేయడం లేదన్నారు. ప్రభుత్వం కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ధాన్యం క్వింటాకు రూ.2500లకు కొంటామని రేవంత్ రెడ్డి చెప్పారని, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కనీస మద్దతు ధరకంటే రూ.700 తక్కువకు వడ్లు కొంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను మంత్రులు కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రైతుబంధు ఇస్తామని మంత్రులు అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులకు నమ్మకం పోయిందని చెప్పారు. రైతుబంధు, రుణమాఫీ ఇవ్వలేదు కాబట్టే రైతులు ప్రభుత్వాన్ని విశ్వసించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస మద్దతు ధరకు ధాన్యం మొత్తం కొనాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని, ధాన్యం క్వింటాకు రూ.2200 చెల్లించాలని, రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి గింజా కొన్నామని, మద్దతు ధర ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత వల్ల వేల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయాయని విమర్శించారు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులకు నష్టం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

## మైలర్‌దేవ్‌పల్లిలో భారీగా నకిలీ కరెన్సీ పట్టివేత

**మొదటిపేజీ తరువాయి..**

చేసుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చిరు వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలంటూ సూచిస్తున్నారు.

## అభద్రతా భావంలో అధికార కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి..**

వ్యాఖ్యలు చేశారు. అవినీతి పార్టీలకు కొమ్ము కాసే వ్యక్తులు జైళ్లలో ఉన్నారన్నారు. హామీల విషయంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. అబద్దాలకు కాంగ్రెస్, అహంకారనికి బీఆర్ఎస్‌లు మారుపేరు అంటూ విమర్శలు గుప్పించారు. తనపై, తన ప్రభుత్వంపై కుట్ర జరుగుతుందని ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కాంగ్రెస్ రిఫరెండంగా ప్రకటిస్తారా..! అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు.

### ఇప్పటి వరకు రూ.13,33,19,960

## నగదు సీజ్

**మొదటిపేజీ తరువాయి..**

**రూ. 2,89,76,740, పోలీస్,ఐటి శాఖ ద్వారా రూ.10,27,63,530,ఎస్ ఎస్ టి బృందాల ద్వారా రూ.15,79,690- నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఇప్పటీ వరకు 153 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు 148 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర వస్తువుల పై మొత్తం 312 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించడంతోపాటు 205 మంది పై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసినట్లు, లైసెన్సు గల 2541 ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు రోనాల్ రోస్ తెలిపారు. గడిచిన 24 గంటల వ్యవధిలో వివిధ బృందాల తనిఖీలో రూ.1,40,900 నగదుతో పాటు రూ.66,603ల విలువైన వస్తువులను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 29.98 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని,ముగ్గురిపై కేసులు నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 6 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, ఐదుగురిపై ఎఫ్ ఐ ఆర్ నమోదుచేసినట్లు తెలిపారు. 29 లైసెన్స్‌డ్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు ఆయన తెలిపారు.**

## ఆరు గ్యారంటీలను ప్రతి గడపకు తీసుకెళ్తా..

### మీకోసం అహర్నిశలు పని చేస్తా

### చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్12: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిని గెలిపించాలని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. కొంగర కలాన్ లోని పీఎస్ఆర్ శ్లోక కన్వెన్షన్ హాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. తాను గెలిచిన తర్వాత ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకు తీసుకెళ్తానన్నారు. చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధిని బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఆయన అసలు ఎవరికి అందుబాటు ఉండరని తెలిపారు. మహిళలు, యువకులు, రైతాంగం కాంగ్రెస్ వైపే ఉన్నారన్నారు. తుక్కుగూడ జన జాతర బహిరంగ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం మోగించిందన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందన్నారు. కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తన 30 రోజులు కష్టపడితే చేవెళ్ల పార్లమెంట్ ప్రజల కోసం అహర్నిశలు పని చేస్తానన్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రంజిత్ రెడ్డి వివాదరహితుడని చెప్పారు. ఇక్కడి బీజేపీ ఎంపీ అభ్యర్థి ప్రజలలో లేరన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించి ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శారద, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కేఎల్ఆర్, సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, బడంగ్ పేట్ మేయర్ పారిజాత నర్సింహ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో 7 నెమళ్లు మృతి



ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక : సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో శుక్రవారం 6 నెమళ్లు అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా, ఒక నెమలి చికిత్స పొందుతూ చనిపోయింది. ఇదే విషయమై అటవీ శాఖ అధికారులను సంప్రదించగా దుద్దెడ గ్రామంలోని నల్లచెరువు వద్ద 6 నెమళ్ళు చనిపోగా, ఒక నెమలి ప్రాణాపాయ స్థితిలో ఉండగా దానికి దుద్దెడ వెటర్నరీ వైద్యులు మౌనిక చికిత్స అందించారని, చికిత్స అందించిన కొద్దిసేపటికి మరణించిందని పోలంలో గుళికలు మింగి చనిపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. చనిపోయిన 7 నెమళ్లను ఖననం చేసినట్లు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లింగ మూర్తి తెలిపారు. పశు వైద్య అధికారుల రిపోర్ట్ లు వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలియజేస్తామని తెలిపారు.

# నాణ్యమైన దాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలి

– అదనపు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు



ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం రోజున క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు హవేలీ ఘన్పూర్ మండల్ బూరుగుపల్లి , వాడి, రాజుపేట, కొత్తపల్లి, గాజిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించారు.ముందుగా గ్రామాల్లో తాగునీటి సమస్యపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండానీటి సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పూర్తిస్థాయిలో కొనుగోలు రైతులకు అందుబాటులోకి వచ్చాయని జిల్లాలో పండించిన వరి ధాన్యాన్ని ఎలాంటి ఆరోపణలు రాకుండా రైతుల నుండి సమయానికి కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వరిధాన్యం కోతకు వచ్చినందున ఆయా ప్రాంతాల్లో రైతుల నుండి వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. 17 శాతం తేమశాతంపై రైతులకు అవగాహన కల్పించాలని, రైతులు నాణ్యత గల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడినంతగా టార్పాలిన్లు, గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచుకోవాలని,వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాలుపంచుకొనే అధికారులందరూ అప్రమత్తంగా ఉండి కొనుగోలుకు ఎలాంటి సమస్య రాకుండా చూడాలని ఒకవేళ కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్య తలెత్తితే వెంటనే తెలియ చేయాలని ఆదేశించారు.వరిధాన్యం కొనుగోలు బాధ్యత సంబంధిత శాఖలదేనని వివరించారు . ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, ప్యాక్స్ సీఈవో సాయి, సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డా బిఆర్ అంబేద్కర్ 133వ

# జయంతి వేడుకలు జయప్రదం చేయండి

– బాలానగర్ తెలంగాణ దళిత సంక్షేమ సంఘం



కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) బాలానగర్‌లో నిర్వహించబడు డా బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు అధిముల్లా రాము పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ భావన్ లో అధ్యక్షులు అధిముల్లా రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశ కార్యక్రమంలో అంబేద్కర్ జన్మదినం పురస్కరించుకొని జయంతి వేడుకలను జయప్రదం చేయవలసిందిగా దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు మాట్లాడుతూ నవభారత నిర్మాత, ప్రపంచ మేధావి, భారతదేశ మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించారన్నారు. మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ కె దక్కుతుందని అన్నారు. రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో ప్రముఖ పాత్ర వ్యవహరించి భారతదేశ పరిపాలన దశాదిశా నిర్ణయించిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. పంచాయతీ స్థాయి నుండి పార్లమెంటరీ స్థాయి వరకు పరిపాలన ఏవిధంగా జరిగాలి, అన్ని రకాల చట్టాలను రాజ్యాంగం లో పొందుపరిచాడు. భారత రాజ్యాంగం భారత పరిపాలన వ్యవస్థకు చుక్కాని లాంటిదని అన్నారు. ఆయన చేసిన త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను ఘనంగా స్మరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించి జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గీడిమెట్ల రమేష్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకే దీప్తి, గౌరవ అధ్యక్షుడు సుంకే రామన్, మీడియా కార్యదర్శి రవి స్టీవెన్సన్, చింత సత్యనారాయణ, రవి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణదారుల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

– అనుమతులు త్వరగా మంజూరు చేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

– నేరేడ్కో ప్రెసిడెంట్ మేకల విజయసాయి

– కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణదారుల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటుంది

– నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం




కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి) : నేరేడ్కో తెలంగాణ కొత్త కార్యవర్గ సమావేశం బంజారాహిల్స్ లోని నేరేడ్కో కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడు మేకల విజయసాయి, జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి కొప్పుల, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్స్ కాళీ ప్రసాద్, లయన్ డా. వై.కిరణ్, కోశాధికారి ఆర్. వెంకటేశ్వరరావు, డబ్ల్యూ జెడ్ బి ఏ జనరల్ సెక్రటరీ కే.వి.ప్రసాదరావు, కొత్త కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు. ఈ కొత్త కమిటీలో నేరేడ్కో వైస్ ప్రెసిడెంట్ గా వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఫౌండర్, అడ్వైసర్ సత్యం శ్రీరంగం అనే నన్ను నియమించినందుకు నేను చాలా సంతోషిస్తున్నానని, ఇది నాకు గొప్ప గౌరవమని అన్నారు. నిర్మాణదారుల ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణదారులకు అండగా ఉంటుందని అన్నారు. ధరణి వల్ల నిర్మాణదారులు ఇబ్బంది పడుతున్నారని, ఆ ధరణి సమస్యలు నాలా సమస్యలు పరిష్కరించే విధంగా, నిర్మాణదారులకు అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం అంతా కృషి చేయాలి

– ఎస్సైలు గోపాల్, సత్యనారాయణ

– అంజన్ కుమార్ స్మృత్యర్థం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు

– జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభం

యాచారం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి): దివంగత సీనియర్ జర్నలిస్టు భూపతి అంజన్ కుమార్ స్మృత్యర్థం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల నేపథ్యంలో మండల పరిధిలోని నందివనపర్తిలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ విజయకుమార్, యూత్ అధ్యక్షులు భరత్ ఇతరులతో కలిసి ఎస్సైలు గోపాల్ సత్యనారాయణ క్రీడల్లో భాగంగా వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం ఎస్సైలు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ను స్మరించుకుంటూ అంజన్ కుమార్ జ్ఞాపకార్థం క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత క్రీడలకు ప్రాధాన్యతనిస్తూనే వీలైనంతగా సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూనే సమాజాన్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంజన్ కుమార్ జ్ఞాపకార్థం మొదటి బహుమతిగా రూ. 15 వేలు, అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్న మరాఠీ మహేందర్ ద్వితీయ బహుమతిగా రూ. 7,500లు, రాజేందర్ తృతీయ బహుమతిగా రూ. 3,500లు పోటీల్లో పాల్గొన్న విజేతలకు అందజేయనున్నారని నిర్వాహకుల పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ నిర్వాహకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఇంటిని కొల్లగొట్టి చోరీ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

– సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ రామకృష్ణ


– వివరాలు వెల్లడించిన ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్



ధారూర్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి) తాళం వేసిన ఇంట్లి తాళాలు పగులగొట్టి రెండు తులాల బంగారం,మూడు మసాలా కమ్ములు,పద్దెనిమిది తులాల వెండి పట్ట గొలుసులు పది వేల రూపాయలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తు కెళ్లినట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోనిదోర్నాల గ్రామమునకు చెందిన కుమ్మరి వెంకటయ్య తండ్రి నర్సయ్య,తన భార్యకు ఆరోగ్యం బాగా లేనందున తేదీ 09-04 -2024,తన అత్తగారి గ్రామమైన పరిగి మండలం నస్కల్ గ్రామమునకు తన భార్య పంపించినాడు,తేదీ 11-04-2024 నాడు ఎప్పటి లాగానే తన పనుల కోసం వికారాబాద్ వెళ్లి పనులు ముగించుకొని వికారాబాద్ నుండి తన అత్తగారి ఇంటికి నస్కల్ కు వెళ్ళినాడు,తేదీ 12-04-2024 నాడు ఉదయం అంజాద ఏడున్నర గంటల సమయంలో తన అన్న ఆయన యాదయ్య తనకు ఫోన్ చేసి తన ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని చెప్పగా వెంటనే కమ్మరి వెంకటయ్య తన గ్రామమైన దోర్నాలకు వచ్చి చూడగా తన ఇంటి తాళం చెవి విరగ్గొట్టి ఉన్నదని తన ఇంట్లో ఉన్న ట్రంకు పెట్టలో మరియు బీరువా నుండి రెండు తులాల నాను మూడు మాసాల వంకి మరియు పదివేల రూపాయల డబ్బులు అదే విధంగా స్టీలు డబ్బాలో ఉన్న అద్దతులం కమ్ములు మూడు మాసాలకు తన కూతురి యొక్క కమ్ములు మరియు 18 తులాల వెండి పట్టగొలుసులు మొత్తంగా మూడు తులాల బంగారం మరియు పదివేల రూపాయల డబ్బులు గుర్తు తెలియని దొంగలు దొంగలించారు అని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.సంఘటన స్థలాని ధారూర్ సీఐ రామకృష్ణ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తో కలిసి పరిశీలించారు.

## ఘనంగా నందవరం
# చౌడేశ్వరి మాత జాతర మహోత్సవములు





**కొడంగల్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి న్యూస్** కోడంగల్ మండల కేంద్రానికి కిలోమీటర్ దూరంలో సిద్ధనోంపు కు పోయే దారిలో కీర్తిశేషులు సంకారపు నారాయణస్వామి తన సొంత పొలంలో తమ ఇలవేల్పు కంది కొమ్మకు పాముగా పుట్టి శ్రీ నందవరం చౌడేశ్వరి దేవిగా అవతరించిందని ప్రజలు కోరిన కోర్కెలు తీర్చే కల్పతరువుగా విరాజిల్లుతూ దేదీప్యమానంగా వెలిగిపోతున్న జగన్మాత శ్రీ నందవరం చౌడేశ్వరి దేవి 30వ జాతర మహోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. జాతర మహోత్సవానికి కోడంగల్ నియోజకవర్గం ప్రజలే కాకుండా కర్ణాటక మహారాష్ట్రల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. నందవరం చౌడేశ్వరి మాత జాతర మహోత్సవంలో జ్యోతి మహోత్సవము ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించారు . మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన భక్తాదులకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగిందని ఆలయ ధర్మకర్త కీర్తిశేషులు సంకారపు నారాయణస్వామి కుమారులు సంకారపు పవన్ కుమార్ , సంకారపు శివకుమార్, నందవరం చౌడేశ్వరి మాత దేవాలయ గౌరవ అధ్యక్షుడు మంచన్పల్లి నర్సింలు తెలియజేశారు.

## నూతన గృహప్రవేశ
# కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు వడ్ల నందు

**ధారూర్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో వగ్గని మోగులప్ప నూతన గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆయన వెంబడి కొండపూర్ కలాన్ మాజీ సర్పంచ్ తోంట పరమెష్,లక్ష్మన్,నర్సాపూర్ మాజీ సర్పంచ్ చంద్రయ్య,ఆనంద్,మణికంఠ రెడ్డి,రామ్ చెంద్రి,పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

– వికారాబాద్ బ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నేడు చేవెళ్ల ఫరా కాలేజ్ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న చలో చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభ ను విజయవంతం చేయాలని వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నేడు సాయంత్రం నాలుగు గంటలకు చేవెళ్ల ఫరా కాలేజ్ ఆవరణలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు వికారాబాద్ నుండి భారీ ఎత్తున ప్రజలు హాజరై ప్రజానేత కెసిఆర్ ఇచ్చే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి చేవెళ్ల నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు సంసిద్ధం కావాలని వికారాబాద్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున హాజరుకావాలని కోరారు.



## వివిఎన్ఆర్ చలివేంద్రం
# ప్రారంభించిన పిఏసిఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి



**వికారాబాద్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సాకేత్ నగర్ కమాన్ సమీపంలో వివిఎన్ఆర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ యజమాని దర్శన్ ఆధ్వర్యంలో బాటసారుల కోసం ఏర్పాటుచేసిన వివిఎన్ఆర్ చలివేంద్రాన్ని శుక్రవారం పిఏసిఎస్ డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోరి సేవ చేయడం అనేది ఆ భగవంతుడు కల్పించిన గొప్ప వరమని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరశురాం నాయక్, రఘునాథ్, కిషోర్, లక్ష్మయ్య, చంద్రమౌళి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పూడూర్ మండలంలో కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**పరిగి, ఏప్రిల్ 12 : (ప్రజా జ్యోతి)** పూడూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ లోకి బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు శుక్రవారం డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డా టి రామ్మోహన్ రెడ్డి, ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పూడూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గుప్తా, ఉ మెంతాల్ సర్పంచ్ శ్రీధర్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ముక్కంటి మండల్ కో ఆప్షన్ ఆయూబ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఆనందం, పిఏసిఎస్ చైర్మన్ సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘునాథ్రెడ్డి, పెంటయ్య, షకీల్ భాయ్, శ్రీనివాస్, అబ్రహాం, లక్ష్మణ్, కద్మూర్ శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

– ధారూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పట్లోల్ల శ్రీకాంత్ రెడ్డి



**ధారూర్ ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి)** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం నాడు చేవెళ్ల ఫరా కాలేజ్ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నరు. చలో చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభ ను విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పట్లోల్ల శ్రీకాంత్ రెడ్డి,పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు చేవెళ్ల ఫరా కాలేజ్ ఆవరణలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు మండలం నుండి భారీ ఎత్తున ప్రజలు హాజరై ప్రజానేత కెసిఆర్ ఇచ్చే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి చేవెళ్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకు సంసిద్ధం కావాలని మండలం నుండి బిఅర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నేడే చేవెళ్లలో కేసిఆర్ భారి బహిరంగ సభ

– మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 12 : (ప్రజా జ్యోతి)** చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ఎన్నిగల ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో నేడు 2 గంటలకు చేవెళ్లలో భారీ బహిరంగ సభను నిర్వహించబడును అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, గ్రామాల సినియర్, యువ నాయకులు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి కోరారు.

# బషీరాబాద్ మండలంలోకాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ

ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులకు

కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో రైస్ మిల్ దగ్గర శుక్రవారం రోజు బషీరాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో దామర్చేడ్, జీవన్గి, మైల్వార్, నీళ్లపల్లి, జలాల్పూర్, ఇస్మాయిల్, క్యాద్గిర, కొర్విచెడ్, గొట్టిగ, మర్పల్లి, మంతన్ గౌడ్, కంసాన్పల్లి, పర్వత్ పల్లి,బద్లాపూర్, రెడ్డి ఘనపూర్, బి ఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ రాజు, సునీత నరసింహులు, ఖాలీద్, మాణిక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, బి ఆర్ యస్, వివిధ గ్రామ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆరు గ్యారెంటీల స్కీం నాలుగు స్కీం లను అమలు చేయడం జరిగింది, రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేస్తామని అన్నారు, కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే తప్పకుండా అమలు చేస్తుందని మహిళలకు, వికలాంగులకు, రైతులకు, ఇచ్చిన మాటను కూడా వెంటనే అమలు చేస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడికల్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్, మంజూరు చేయించడం జరిగింది, అదేవిధంగా చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి రంజిత్ రెడ్డిని తాండూర్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ చూయించాలని అన్నారు, తాండూర్ నియోజకవర్గంలో పలు మండలాలలో రోడ్లు అద్వానంగా మారినాయి కాబట్టి ఎలక్షన్ అయిన వెంబడి రోడ్లు వేయించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,వెంకటేష్ మారాజు, రోహిత్ మహారాజ్, బుయ్యానిసత్యనారాయణరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవరెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకరప్ప, పవన్ ఠాకూర్, హరి సుధన్ రెడ్డి, నర్సిరెడ్డి,చందర్, దేవిసింగ్, బసంత్,వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం అంతా కృషి చేయాలి

– ఎస్సైలు గోపాల్, సత్యనారాయణ

– అంజన్ కుమార్ స్మృత్యర్థం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు

– జై భీమ్ యూత్ ఆద్వర్యంలో క్రీడా పోటీలు ప్రారంభం



**యాచారం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** దివంగత సీనియర్ జర్నలిస్టు భూపతి అంజన్ కుమార్ స్మృత్యర్థం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల నేపథ్యంలో మండల పరిధిలోని నందివనపర్తిలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ విజయకుమార్, యూత్ అధ్యక్షులు భరత్ ఇతరులతో కలిసి ఎస్సైలు గోపాల్ సత్యనారాయణ క్రీడల్లో భాగంగా వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం ఎస్సైలు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ను స్మరించుకుంటూ అంజన్ కుమార్ జ్ఞాపకార్థం క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత క్రీడలకు ప్రాధాన్యతనిస్తూనే వీలైనంతగా సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూనే సమాజాన్ని చైతన్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంజన్ కుమార్ జ్ఞాపకార్థం మొదటి బహుమతిగా రూ. 15 వేలు, అటవీ శాఖలో విధులు నిర్వహిస్తున్న మరాఠీ మహేందర్ ద్వితీయ బహుమతిగా రూ. 7,500లు, రాజేందర్ తృతీయ బహుమతిగా రూ. 3,500లు పోటీల్లో పాల్గొన్న విజేతలకు అందజేయనున్నారని నిర్వాహకుల పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ నిర్వాహకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు

– ఏసీపి కేవీపీ రాజు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** స్వేచ్ఛాయుత వాతావరణం లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కోసమే పోలీస్ కవాతు నిర్వహించినట్లు ఏసీపి కేవీపీ రాజు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఏసీపి ఆధ్వర్యంలో రాయపోల్, దండుమైలారం, నెర్రపల్లి గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు సురక్షిత, స్వేచ్ఛాయుత, శాంతియుత ఎన్నికల నిర్వహణ కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని శాంతిభద్రతల పరిరక్షణ కోసం, ప్రజలు నిర్భయంగా ఓటు వేసేలా ప్రోత్సహించడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో చట్ట వ్యతిరేక కార్యక్రమాల నియంత్రణకై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు మైబెల్లి, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, ఎఎస్సైలు రత్నయ్య, జలంధర్, పోలీసు సిబ్బంది, కేంద్ర పోలీసు బలగాలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై డికే అరుణ ఫైర్

- తెలంగాణలో కరువు పాపం కాంగ్రెస్ దే – ఆర్భాటాలే తప్ప.. అభివృద్ధి లేదు ఏంలేదు
- ఈ ఓటు రాష్ట్రం కోసం కాదు.. దేశం కోసం డీకే అరుణ
- మహబూబ్ నగర్ కాబోయే ఎంపీ అభ్యర్థి డికే అరుణ ప్రెస్‌మీట్
- 69 జీవో అమలకు కారణం మా నాన్నే: డీకే అరుణ
- తప్పుడు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది
- రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గంను అభివృద్ధి చేయి: డీకే అరుణ
- కొడంగల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్
- వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు డీకే అరుణ సమక్షంలో బిజెపిలో చేరిక





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్12:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలో వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు మరియు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటయ్య, కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల ఆయా పార్టీల నాయకులు డీకే అరుణ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయలేకపోవడం వల్ల ఓటమికి గురి కావడం జరిగిందని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలన కాంగ్రెస్ పార్టీ అమలుకు నోచుకోని హామీలతో ప్రజలను మభ్యపెట్టి, అధికారంలోకి రావడం జరిగిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కొడంగల్ ప్రాంతానికి ఒక వలసవాదని డీకే అరుణ ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా ప్రాతినిధ్యం వహిస్తున్న రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి చేయలేకపోతున్నాడని ఆరోపణ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో ఇచ్చిన హామీలు ప్రస్తుతం రాష్ట్రంలో అమలు కావడంలేదని, ఫ్రీ కరెంటు, రైతులకు 2 లక్షల రుణమాఫీ, అత్త,కోడల పెన్షన్,నిరుద్యోగ భృతి, త్రాగునీరు, సాగునీరు వంటి కార్యక్రమాలు కూడా చేయడానికి చేతకాని ముఖ్యమంత్రి నరేంద్ర మోడీని విమర్శించే హక్కు లేదని హెచ్చరించారు. తన సొంత నియోజకవర్గంలో వివిధ సమస్యలకు గురవుతున్న ప్రజలను పట్టించుకోని రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ఏమి పరిపాలిస్తాడని ఎద్దేవ చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు బిజెపి గెలుస్తుందని సూచనతో తను ఇంచార్జిగా తప్పుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతినిత్యం రేవంత్ రెడ్డి చెప్పుకునే 69 జీవోను దివంగత నేత మా నాన్న చిట్టెం నర్సిరెడ్డి తేవడం జరిగిందని గుర్తు చేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ మరియు బి ఆర్ ఎస్ పార్టీల నాయకులు సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలి

– 6 గ్యారంటీల అమలుపై ప్రజల్లో చర్చ జరగాలి

– మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోనే కూకట్ పల్లిలో మెజారిటీ దిశగా ముందుకెళ్లాలి

– కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలను ప్రారంభించిన బండి రమేష్, షేర్ సతీష్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించే రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి ఎనలేని సేవలందించింది అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు పథకాల గ్యారెంటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మరింత దగ్గర అయిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు పథకాల అమలుతో ప్రజల రూపురేఖలు మారిపోయాయని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే మల్కాజ్ గిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కార్యకర్తలు చొరవ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు సెగ్మెంట్లో అత్యధిక మెజారిటీ కూకట్ పల్లి నియోజకవర్గం నుండి సాధించే దిశగా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, సంజీవరావు, ప్రతాపరెడ్డి, కోప్పి శెట్టి దినేష్, మేకల మైఖేల్ ,అరవింద్ రెడ్డి, చున్ను పాష, తోచర్ ,గంధం రాజు, అనిల్ రెడ్డి ,ప్రసన్న కుమార్ ,నరసింహ, లక్ష్మణ్, రజిత ,జోజమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# ఏమున్నదక్కో.. ఏమున్నదక్కా..!

- కేశంపేట మండల జెడ్పిటిసి “విశాల”కు అవమానం
- కేశంపేట కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాటించని ప్రోటోకాల్..!
- “జెడ్పిటిసి విశాల” అభిమానుల ఆగ్రహం
- కారు దిగొద్దని ఆమె అభిమానుల హుకుం
- కార్యక్రమానికి హాజరుకాకుండానే వెళ్లిపోయిన విశాల






**కొత్తూరు ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)** ఏమున్నదక్కో .. ఏమున్నదక్కా ఇంత అవమానం జరిగాక నువ్వు మీటింగ్ కు ఎలా వస్తావు అక్క విలువ లేని చోట మనము ఉండవలసిన అవసరం లేదంటూ కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డికి అభిమానుల నివేదన ఎదురైంది. దీంతో మారు మాట్లాడకుండానే కేశంపేట మండల ముఖ్య కార్యకర్తల కాంగ్రెస్ పార్టీ సమావేశానికి రాకుండా ఆమె తిరిగి వెళ్ళిపోయారు. శుక్రవారం అత్యంత నాటకీయ పరిణామాల మధ్య చోటుచేసుకున్న ఈ వ్యవహారంపై విశాల అభిమానులు తీవ్ర ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. కొంతమంది జరిగిన పొరపాటును గ్రహించి వేదికపై ఫ్లెక్సీలో విశాల ఫోటో అంటించారు. కానీ అప్పటికే విశాల అభిమానుల సూచనతో తిరుగుముఖం పట్టారు.

**అసలేం జరిగింది..?**

షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తదితర కీలక నాయకులు హాజరయ్యారు. అయితే సమావేశంకు సంబంధించి వేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో చల్లా వంశీ చంద్ రెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదే విధంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి ఇతర రాష్ట్ర ప్రజా ప్రతినిధులు నాయకుల ఫోటోలు పెట్టారు. అయితే స్థానిక జెడ్పిటిసి విశాల ఫోటో మాత్రం మర్చిపోయారు. ఒకవైపు మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పిటిసి తదితరుల ఫోటోలు పెట్టి పదవిలో ఉన్న తనకు ఇంత అవమానం చేస్తారా? అని విశాల అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి వస్తున్న విశాలను బయట ఆమె అభిమానులు అడ్డుకొని ఈ సమావేశానికి రావాల్సిన అవసరం లేదని తమకు అవమానం జరిగిందని కార్యకర్తలు భీష్మించుకుని కూర్చోవడంతో విశాల అభిమానుల మాటకు అడ్డు చెప్పకుండా తిరుగు ప్రయాణం కట్టాల్సి వచ్చింది.

**పొరపాటు ఎవరిది..?**

ఈ వ్యవహారంలో పొరపాటు ఎవరిదని పార్టీ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. అయితే కార్యక్రమం ఏర్పాటును చల్ల వంశీచంద్ రెడ్డి మనుషులు చూసుకున్నారని దీంతో విశాల పేరు మరచిపోయినట్టున్నారని కొందరు అంటుంటే.. మరికొందరు కావాలని ఇలా చేశారని మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం ఏం చేస్తున్నాడు? వారికి ప్రోటోకాల్ తెలవదా? ఇంత పెద్ద ముఖ్య కార్యకర్తల సమావేశంలో పదవిలో ఉన్న జెడ్పిటిసికి అందులో మహిళకు అవమానం జరుగుతుందా అని ప్రశ్నించారు. పార్టీ అధ్యక్షుడు తెలుసుకోలేదా? అని సొంత పార్టీ నాయకులే అంటున్నారు. కార్యక్రమంలో పెత్తనం ఎవరిదైనా కనీసం పార్టీకి చెడ్డ పేరు వస్తుందని ఆలోచన ముందుగా పార్టీ బాధ్యులు గుర్తించాల్సిన అవసరం లేదా? అని అందరూ అంటున్నారు. పొరపాటు ఎవరిదైనా పార్టీ పరంగా పదిమందిలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్న వివేకం కలిగి ఉండాల్సిన అవసరం బాధ్యులపై ఉంది.

**పొరపాటిది గ్రహపాటిది.. మీ వేషం మా ముందర**

పొరపాటు కావచ్చు గ్రహపాటు కావచ్చు ఇలాంటి అడ్డమైన వేషాలు మా అక్క ముందే వేస్తారా? అంటూ ఆమె అభిమానులు ఇప్పుడు చిందులు తొక్కుతున్నారు. కావాలని విశాలక్క ఇమేజ్ ను డామేజ్ చేసే విధంగా కొందరు చేస్తున్నారని ఆమె అభిమాని కాంగ్రెస్ కార్యకర్త సరికొండ రమేష్ మీడియా దృష్టికి తెచ్చారు. తమ పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడినట్టు ఉ ందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో గత మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆయన కుమారులు చేసిన అవమానాలకు కష్టపడి బాధపడి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఇదేం రాజకీయం అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏమున్నదక్కో ఏమున్నదక్క అంటూ కొందరు అభిమానులు పాటలు పాడుతున్నారు. ఏది ఏమైనా లోగోట్టు పెరుమాళ్ళకెరక.. ?

# కాంగ్రెస్‌లో చేరిన గౌడ సంఘం జిల్లా కార్యదర్శి



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన గౌడ సంఘం జిల్లా కార్యదర్శి, న్యాయవాది పెద్ద%శీ%కుల శ్రీకాంత్ గౌడ్ తో పాటు పలు గ్రామాలకు చెందిన సుమారు 50 మంది యువకులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తూముకుంట నర్సారెడ్డి పార్టీలో చేరేందుకు వచ్చిన పెద్దంకుల శ్రీకాంత్ గౌడ్ కు పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మనుగడ కోసం కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల అధ్యక్షుడు లింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, కొండపాక మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున మాదిగ, కోఆర్డినేటర్ పంజా చిరంజీవి యాదవ్, దుద్దెడ గ్రామ అధ్యక్షుడు పంజా అఖిల్ యాదవ్, బూరుగుల కనకరావు, బూరుగుల రాజు, మిద్దె సూరి, మిద్దె శంబయ్య, నర్సింలు, శేఖర్, మగ్దూం, సతీష్ ,బూర్గుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేసిన ఆయన సతీమణి సీత

- రంజిత్ రెడ్డిని భారీ మెజార్‌తో గెలిపించండి
- టీటీడీ బోర్డు సభ్యురాలు సీత





**చేవెళ్ల ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి టీటీడీ బోర్డు సభ్యురాలు సీత చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలో భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం చేవెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ మహిళా నాయకులు సమత వెంకట్ రెడ్డి గోనె సరిత ప్రతాపరెడ్డి పామెన మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి ఎర్ర గోపాల్ వార్డ్ మెంబర్ అశోక్ నాయకులు తలారం మాణిక్యం కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

- సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** లోయపల్లిలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరసన కార్యక్రమం 2వ రోజుకు చేరింది. నిరసనలో పాల్గొన్న సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ జీపీ కార్మికులకు 6 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని రెండు రోజుల్లో వేతనాలు చెల్లించకపోతే లోయపల్లి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. మండలంలో అనేక గ్రామాల కార్మికులకు పెండింగ్ వేతనాలు రావాల్సి ఉందని అన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించకపోతే మండల వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. వేతనాలు అందక ఎందుకు పనిచేయాలని కార్మికులు ప్రశ్నిస్తుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరించడం సరైనది కాదని అన్నారు. అధికారులు ప్రతినెలనెలా 5వ తేదీలోపు వేతనాలు తీసుకోవడం లేదా అని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీల్లో ఉన్న నిధులన్ని కాంట్రాక్టర్లకు అప్పగించి కార్మికులను మాత్రం ఆకలికి చంపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరసనలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# నేడు చేవెళ్లలో ప్రజా ఆశీర్వాద సభ

- హాజరు కానున్న బీఆర్ఎస్ అధినేత కేసిఆర్





**చేవెళ్ల ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేడు చేవెళ్ల నుండి ప్రారంభించనున్నారు.సాయంత్రం 4 గంటలకు ప్రజా ఆశీర్వాదం పేరుతో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న బహిరంగ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలోఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో జరిగే ఈ బహిరంగ సభ విజయవంతం చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నేడు జరిగే కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక బీఆర్ఎస్ నేతలతో కలిసి ఫరా ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ కు వెళ్లి పర్యవేక్షించారు. సభకు హాజరయ్యే ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కూర్చునేలా సదుపాయాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని పార్టీ నేతలకు సబితారెడ్డి సూచించారు. కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని సబితా ఇంద్రారెడ్డి, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు. అవిశ్రాంతంగా పోరాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను చేవెళ్ల నుండి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హస్తం గూటిలోకి జెడ్పిటిసి మర్పల్లి మాలతి

– చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో
కాంగ్రెస్‌లో చేరిన చేవెళ్ల జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి





**చేవెళ్ల ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. చేవెళ్ల జడ్పీటీసీ మాలతి కృష్ణ రెడ్డితో పాటు చేవెళ్ల గ్రామానికి చెందిన మద్దెల జంగయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వీరిని చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ లు పార్టీ కండువా కప్పి వారిని కాంగ్రెస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం ఎంపి గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ..చేవెళ్ల అభివృద్ధి కోసం అందరు కలిసి పని చేయాలనీ పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ నాయకుల కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. అనంతరం జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి మాట్లాడుతూ…చేవెళ్ల ప్రాంత అభివృద్ధి కోసం కార్యకర్తల సూచన మేరకు పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లాయన్నారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ త్యాగాలు ప్రవేశపెట్టిన పథకాలే రాష్టంలో ఎంపీ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్లలో గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని ఆయన గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి అహర్నిశలు పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్యాంపేయిన్ కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి చేవెళ్ళ ఎంపీటీసీ గుండాల రాములు, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి,గోనె ప్రతాప్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెంటా రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్,మల్లారెడ్డి, ముడిమ్యాల కాంగ్రెస్ మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, నాయకులు పడాల జనార్ధన్ ఊరటి సత్తి, పొట్ట దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మారంగ వాహనాలు తనిఖీ



**చిన్నకోడూర్, ఏప్రిల్12 (ప్రజా జ్యోతి):** ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీలు మండల పరిధి రామునిపట్ల గ్రామంలో వాహనాలు ముమ్మరంగా తనిఖీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో కార్లు ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు.వాహనదారులందరూ నిబంధనలతో పాటించాలని. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ సూచించారు డబ్బులు నగదు తీసుకువెళ్తే సంబంధిత పత్రాలను తమతో ఉంచుకోవాలని పేర్కొన్నారు. 50 వేల కంటే ఎక్కువ తరలిస్తే సదినం చేసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. వాహనాల్లో తనిఖీలలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆహ్వాన పత్రిక అందజేత



**తొగుట ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి):** ఆహ్వాన పత్రిక అందజేత బీర్ఎస్.బీజేపీ పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ లో చేరిక.తొగుట మండలం లింగాపూర్ గ్రామంలో గల పెద్దమ్మ ఆలయంలో ఈ నెల 20 న జరిగే పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం కు హాజరు కావాలని మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు లింగాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు గురువారం పటాన్ చెరువు లో గల నేల మధు ఇంటికి వెళ్లి ఆహ్వానించారు. పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం కు హాజరవుతామని హాజరవుతామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బీజేపీ, బిఆర్ఏస్ పార్టీల నుండి పలువురు లింగాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు నీలం మధు , చెరుకు శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చిన వారికి నీలం మధు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతా నరేందర్ రెడ్డి, శ్రీశైలం, లతో పాటు కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో బీర్ఏస్ పార్టీ నుండి వి. కరుణాకర్, కొత్తపల్లి బాను, రామ స్వామీ, మస్కూరి నర్సింలు, కొంగారి ప్రదీప్, సంజీవ్, బీజేపీ కొత్త పల్లి రాజు, దాసని మహిపాల్ దాసని అశోక్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# యువ గర్జనను విజయవంతం చేయాలి



**తొగుట ఏప్రిల్12 (ప్రజా జ్యోతి ):** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు దౌల్తాబాద్ లోని విఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించే యువ గర్జన కార్యక్రమంను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్ లు కోరారు. ఈ కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి గారు హాజరవుతారన్నారు..మండలంలోని యువత, విద్యార్థి, సోషల్ మీడియా విభాగం ప్రతినిధులు బైక్ ర్యాలీ ద్వారా ఉదయం 10 గంటలకు దౌల్తాబాద్ కు పెద్ద ఎత్తున బయలు దేరి విజయవంతం చేయాలని వారు కోరారు..

# యువ గర్జనను జయప్రదం చేయాలి



**దౌల్తాబాద్ రాయపోల్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** నేడు దౌల్తాబాద్ లో జరిగే దుబ్బాక నియోజకవర్గ యువ గర్జన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు భాను ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన దౌల్తాబాద్ లోని విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రమైన విఆర్ఆర్ గార్డెన్ లో నేడు దుబ్బాక నియోజకవర్గ యువగర్జన ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువగర్జనకు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ యువగర్జనకు ఆయా గ్రామాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై యువగర్జనను విజయవంతం చేయాలని కోరారు.

## యువజన విభాగం అధ్యక్షులు
# జగదీష్ మృతి పట్ల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి



**నంగునూరు ప్రజాజ్యోతి :**నంగునూరు మండలం ముంద్రాయి గ్రామాని కి చెందిన యువజన విభాగం అధ్యక్షులు, క్రికెట్ టీమ్ కెప్టెన్ జగదీష్ మృతి పట్ల మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తన మృతి పట్ల సంతాపాన్ని తెలియ జేశారు.జగదీశ్ మృత దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.శోక సంద్రం లో ఉన్న కుటుంబాన్ని ఓదార్చారు. కుటుంబానికి ఆండగా ఉ ంటానన్నారు.అయన వెంట మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఎడ్ల సోమిరెడ్డి కోల రమేష్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు అనగొని లింగం గౌడ్ మాజీ సర్పంచ్ కమలాకర్ రెడ్డి గుండెల్లి రాజయ్య తదితరులున్నారు.

# పరామర్శ



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట పట్టణానికి చెందిన రిటైర్డ్ హెడమాస్టర్ ఆకుల బాలయ్య అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు శుక్రవారం పరామర్శించారు. అనంతరం పట్టణం లోని నాయకం వెంకట లక్ష్మి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల
# ఆహ్వాన పత్రం విడుదల చేసిన అంబేద్కర్ సంఘం

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**శుక్రవారం స్థానిక అంబేద్కర్ సంఘంలో భారత రత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని అంబేద్కర్ సంఘం సభ్యులు, భీమ్ ర్యాలీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 14న బాలాజీ టాకీస్ నుండి ర్యాలీగా వెళ్లి పాత బస్టాండ్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తామని తెలిపారు. అనంతరం స్థానిక పోచమ్మ టెంపుల్ ఆవరణలో రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం ఉ ద్యోగస్తుల సంఘం సభ్యులు గ్యాదరి రామస్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎర్ర పురుషోత్తం, గ్యాదరి వెంకటస్వామి ప్రధాన కార్యదర్శులు మల్లేశం, యాదగిరి, సభ్యులు శీను, నర్సింలు, జగన్, వెంకట్, చంద్రం బుడగ జంగాల అధ్యక్షుడు పాశం యాదగిరి, కౌన్సిలర్లు సాకీ బాలలక్ష్మి ఆనంద్, గ్యాదరి రవీందర్ సువర్ణలక్ష్మిరాములు, నర్సింలు, సంతోష్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.